http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 1 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# రైతులను నట్టేట ముంచిన తుఫాను

## ఏరియల్ సర్వే చేసిన రేవంత్

**కోతకు సిద్ధంగా ఉన్న టైంలో నేలపాలైన పైరును చూసిన అన్నదాతలు బోరుమంటున్నారు**

**కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు**

**ఏకంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టుగా వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా**

**ఈ పెను విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని రైతులు, ప్రజలకు భరోసా ఇచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం,**

**తుపాను ప్రభావం రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 179 మండలాలపై పడింది**

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. ఆరుగాలం శ్రమించి, పంట ఇంటికి వస్తున్న టైంలో ఈ తుపాను రైతన్నలకు అపార నష్టాన్ని మిగిల్చింది. కోతకు సిద్ధంగా ఉన్న టైంలో నేలపాలైన పైరును చూసిన అన్నదాతలు బోరుమంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఏకంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టుగా వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ పెను విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని రైతులు, ప్రజలకు భరోసా ఇచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిస్థితి ఇప్పుడిప్పుడే కుదటపడుతోంది. ఇళ్లల్లోకి చేరిన బురదను తొలగిస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం, తుపాను ప్రభావం రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 179 మండలాలపై పడింది. ఈ నష్టం కారణంగా మొత్తం 2,53,033 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. అత్యధికంగా వరి, పత్తి పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లింది. వరి పంట ఏకంగా - మిగతా3లో



# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ, మహ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు.
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణం చేయించారు
- ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు
- ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అజారుద్దీన్ కృతజ్ఞత తెలియజేశారు.



హైదరాబాద్

మాజీ క్రికెటర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ, మహ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అజారుద్దీన్ కృతజ్ఞత తెలియజేశారు. సహచర మంత్రులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. అజారుద్దీన్ రాకతో తెలంగాణ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఆయనకు ఏ శాఖలు కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. - మిగతా3లో



## ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

- ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్.. 75 శాతం కుటుంబాల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు
- సర్వేలో సంచలన విషయాలు
- వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి
- ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతం

# టైం ఫేజ్!



- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి మరో రెండు నెలల గడువు–
- సుప్రీంను కోరిన తెలంగాణ స్పీకర్
- ముగిసిన ఫిరాయింపుల విచారణ గుడువు..
- సుప్రీం కోర్టుకు తెలంగాణ స్పీకర్ రిక్వెస్ట్
- గడువును పొడిగించాలని ఆయన తరపు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు.
- ఎట్టి పరిస్థితుల్లో మూడునెలల్లోగా విచారణ పూర్తి చేయాలంటూ జులై 31వ తేదీన సుప్రీం కోర్టు తెలంగాణ స్పీకర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందే
- అయితే.. ఇప్పటిదాకా నలుగురి విచారణ మాత్రమే జరిగిందని, మిగిలిన వాళ్లను విచారించేందుకు రెండు నెలల గడువు పొడిగించాలని కోరిన స్పీకర్ తరపున తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి అభ్యర్థన




హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులపై సుప్రీంకోర్టు నిర్ణయించిన మూడు నెలల గడువు ముగిసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. జూలై 31న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, అంటి-డిఫెక్షన్ చట్టం కింద దాఖలైన పిటిషన్లపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు ఆదేశించింది. ఆరుగురు ఎమ్మెల్యేల విచారణ షెడ్యూల్ ఇంకా విడుదల చేయలేదు. మిగతా విచారణలకు మరో రెండు నెలల (8 వారాల) సమయం కోరుతూ సుప్రీంకోర్టును స్పీకర్ అభ్యర్థించారు 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌లోంచి కాంగ్రెస్‌లోకి పది మంది ఫిరాయించారు. వీరిపై అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పి. కౌశిక్ రెడ్డి - మిగతా3లో

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది

- 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుంది
- మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది'
- దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉంది



# సీనియర్లకు కీలక పదవులు

- సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌కు కేబినెట్ హోదా
- తెలంగాణ సర్కార్ కీలక నియామకాలు
- ప్రభుత్వ సలహాదారుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగ



హైదరాబాద్

"తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనాపరంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీలోని ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలకు కేబినెట్ హోదాతో కూడిన ముఖ్యమైన పదవులను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. రామకృష్ణ రావు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు (గవర్నమెంట్ అడ్వైజర్)గా నియమించారు. అదేవిధంగా, మంచిర్యాల ఎమ్మెల్యే కె. ప్రేమ్‌సాగర్ రావుకు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లైస్ కార్పొరేషన్) - మిగతా3లో



## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..

- ఆ బిడ్డ గురించే మా బాధ అంతా
- రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన
- "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు.

# ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

**న్యూ ఢిల్లీ** :దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో కీలక విషయం వెల్లడైంది.ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లో కనీసం ఒకరు (ప్రతీ కుటుంబంలో) అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15,000 కంటే ఎక్కువ కుటుంబాలపై ఈ సర్వే చేశారు. ఈ సర్వేలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తేలింది. నాలుగు కుటుంబాలకు గానూ మూడు కుటుంబాల్లో ఎవరో ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, కళ్ల మంటలు, తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు.గత నెల చివరిలో అంటే సెప్టెంబర్ చివరిలో దాదాపు 56 శాతం ఇండ్లలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్య సమస్యలను నివేదించగా.. అక్టోబర్ చివరికి ఆ సంఖ్య 75 శాతానికి పెరిగింది. దాదాపు 17 శాతం కుటుంబాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్నారు. 25 శాతం కుటుంబాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు అనారోగ్య సభ్యులు ఉన్నారు. 33 శాతం కుటుంబాల్లో ఒక వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా..



25 శాతం కుటుంబాలు మాత్రమే అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సర్వేలో తేలింది.

పెరుగుతున్న వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు

రాజధాని అంతటా ఊ3ఔ2 ఫ్లూ (ఊ3ఔ2 తినిటశ్రీబీవనిళిజీ), ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల కేసుల్లో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. ప్రతి ఒక్కరిలో దీర్ఘకాలిక జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, అలసట, ఒళ్లు నొప్పులు, శ్వాసకోశ ఇబ్బందులు వంటి లక్షణాలు ఉన్నాయని చెప్పారు. వారు కోలుకునేందుకు కూడా చాలా సమయం పడుతోందని వివరించారు. ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారినే ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్లు తెలిపారు.

# అమెరికా, చైనాల కొత్త ప్రయాణం

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా? రెండో అగ్రరాజ్యం చైనా.. ఈ రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ట్రంప్ 2.0 పాలనలో చైనాపై సుంకాలతో విరుచుకుపడు తున్నాడు. చైనా కూడా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. అమెరికా దిగుమతు లపైనా సుంకాలు విధిస్తోంది. మరోవైపు అమెరికాకు ఎగమితి చేసే రేర్ ఎర్త్ మినరల్స్‌పై పట్టు బిగిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో ఇరు దేశాల అధినేతలు తాజాగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ కొరియా నగరం బూసాన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మధ్య గురువారం జరిగిన భేటీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. రెండు గంటలపాటు ముగిసిన ఈ చర్చలు గత కొన్ని నెలలుగా ఉత్కంఠ రేపిన వాణిజ్య ఉద్రిక్తతలకు కొంత ఊరట తీసుకువచ్చాయి.చైనాపై విధించిన 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌ను 10 శాతానికి తగ్గించారని ట్రంప్ ప్రకటించారు. ఫెంటనిల్ ముడి పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే అంశంపై జిన్ పింగ్ వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమెరికాలో పెరుగుతున్న ఓపియాయిడ్ వ్యసన సంక్షోభానికి పరిష్కారం కోసం ద్వైపాక్షిక సహకారానికి నాంది అని పరిశీలకులు అభిప్రాయపడ్డారుఇక ఇదే సమయంలో అరుదైన ఖనిజాల సరఫరాలో ఇటీవల తలెత్తిన సంక్షోభం ఈ సమావేశంలో పరిష్కారమైంది. ఇరుదేశాలు ఒక సంవత్సర కాలానికి ఎగుమతి?దిగుమతి నిర్బంధాలపై సడలింపు ఇవ్వడానికి అంగీకరించాయి. గతంలో 100 శాతం సుంకాల హెచ్చరికలు అమెరికా నుంచి రావడం, ఇప్పుడు వాటి ఉపసంహరణ చైనా పరిశ్రమలకు ఉపశమనం తీసుకువచ్చింది. చైనాతో రైతు ఉత్పత్తుల వ్యాపారం మళ్లీ మొదలవుతుందని ట్రంప్ ప్రకటించారు.



అమెరికా సోయాబీన్ ఎగుమతులకు చైనా తక్షణ అనుమతి ఇవ్వడంతో మధ్య పశ్చిమ రాష్ట్రాల వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది.ట్రంప్ ప్రకారం, యూరప్ సంక్షోభ పరిష్కారంలో చైనా సహకరించడానికి అంగీకరించింది. ఈ అంశం వాషింగ్టన్?బీజింగ్ సంబంధాలను కేవలం ఆర్థికం దాటి గ్లోబల్ భద్రతా స్థాయి వరకు విస్తరింపజేసే అవకాశముంది. ఈ చరిత్రాత్మక భేటీ ఎయిర్‌పోర్టు పరిధిలో జరగడం ఆశ్చర్యం కలిగించింది. అయితే సమయాభావం కారణంగా తక్షణంగా ఈ వేదికను ఎంచుకున్నట్లు తెలిసింది. షెడ్యూల్ ప్రకారం ట్రంప్ వెళ్లే ముందు చివరి నిమిషంలో భేటీ ఏర్పాటు కావడంతో అది తాత్కాలిక ప్రదేశంలో పూర్తయింది.ప్రసంగంలో ట్రంప్ జిన్ పింగ్‌ను 'తన కాలంలో అత్యంత మేధావి నాయకుడు'గా చిత్రీకరించారు. "10లో 12 మార్కులు ఆయనకు ఇవ్వగలను" అని ఆయన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించాయి.ఈ భేటీతో తాత్కాలిక ఉద్రిక్తత తగ్గినప్పటికీ, పూర్తి వాణిజ్య ఒప్పందానికి మార్గం ఇంకా ప్రారంభ దశలోనే ఉందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా వచ్చే ఏడాది చైనాపై వాణిజ్య విధానాల్లో సడలింపు ఇచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా వెలుగులోకి వచ్చాయి.

# కోటి ఉద్యోగాల హామీ.. బీహార్ ఎన్డీయే మేనిఫెస్టో రిలీజ్

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార ఎన్డీయే కూటమి మేనిఫెస్టో విడుదల చేసింది. కోటి ఉద్యోగాల హామీతో పాటు కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యంగా అందులో ప్రకటించుకుంది. శుక్రవారం పాట్నాలోని మౌర్య హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్డీయే జాయింట్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం నితీశ్‌కుమార్‌తో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు సరిగ్గా వారం ఉంది(నవంబర్ 6న). ఈలోపు.. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ వికసిత్ బీహార్ కోసం సంకల్ప పత్ర పేరిట ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. వలస కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీ కీలక ప్రకటనగా మారే అవకాశం కల్పిస్తోంది. అలాగే.. మహిళా సాధికారత పేరిట లక్షపతి దీదీల హామీపైనా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. అధికారంలోకి మళ్లీ వస్తే, నైపుణ్య గణాంక సర్వే నిర్వహిస్తామని హామీ చేర్చింది.

యువతకు కోటి ఉద్యోగాల హామీ
కోటి మంది మహిళలను లక్షాధికారుల్నిచేసే లక్ష్యంతో లక్‌పతీ దీదీ
ప్రతి జిల్లాలో కర్మాగార నిర్మాణం
రైతులకు భరోసా పెంపు(రూ.6 వేల నుంచి రూ.9 వేలకు పెంపు)



మత్స్యకారుల సాయం డబుల్(రూ.9వేలు)
వ్యవసాయ మౌలిక సదుపాయాల్లో లక్ష కోట్ల పెటటుబడి
ఎస్సీ విద్యార్థులకు రూ.2 వేల సాయం
పాఠశాలలు పునరుద్ధరించడానికి నిధుల కేటాయింపు
కేజీ టు పీజీ దాకా ఉచిత విద్య హామీ
స్కిల్ సెంటర్ల ఏర్పాటు
రైల్వే లైన్ల విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టులు
10 కొత్త పారిశ్రామిక పార్కుల నిర్మాణం.. ఇలా ఉన్నాయి

ఇప్పటికే.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. బీహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా సమక్షంలో మేనిఫెస్టోను విడుదల చేశారు. అందులో.. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది.

## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..



బిడ్డ సంరక్షణపై భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య చేస్తోన్న న్యాయ పోరాటం పై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు. ఇది ఒక చిన్నారికి సంబంధించిన కేసు. ఇది చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగా ఉన్నాడని మేం ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని మేం భావిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమె వివరాలను సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. గత విచారణలో కోర్టు స్పందిస్తూ.. "తల్లి లేక తండ్రికి ఇంతవరకు చిన్నారి కస్టడీ అప్పగించలేదు. సుప్రీంకోర్టు కస్టడీ నుంచి ఆ బిడ్డను లాగేసుకుపోయారు" అని తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న బిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నాడు. గతంలో న్యాయస్థానం ఆదేశాలను ఆమె పట్టించుకోలేదని ఆరోపించారు. జులై 7 నుంచి బిడ్డతోపాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్యాధికారి ఆమెను లోపలికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోందన్నారు. ఆమె సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి.. అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని గత విచారణలో కేంద్రం వెల్లడించింది. మాస్కోలోని భారత ఎంబసీ ఆమె వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా.. రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. దిల్లీ పోలీసులు ఇదే విషయాన్ని వెల్లడించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఉంటే.. ఆ మహిళ అంత సులువుగా దేశం దాటి వెళ్లగలిగేవారు కాదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమె జాడ గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే ఆదేశించింది.

## పోలీసులు - నక్సల్స్ మధ్య భీకర పోరు




**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మరోమారు తుపాకీ గర్జించింది. 288 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండే ఈ గుట్టలు తెలంగాణ ప్రాంతంలో 90 కిలోమీటర్ల పొడవునా ఉన్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఇక్కడ భద్రత బలగాలు తొలుత 'బచావో కర్రెగుట్టలు'.. ఆ తర్వాత 'ఆపరేషన్ కర్రెగుట్టలు' పేరుతో నక్సల్స్ ఏరివేతకు 24 వేల మంది పోలీసులను మోహరించాయి. డ్రోన్లతో గుట్టలను జల్లెడ పట్టాయి. అయితే.. ఆరుగురు పీఎల్‌జీ సభ్యుల(వీరిలో ముగ్గురు మహిళలు) ఎన్‌కౌంటర్ మినహా.. పెద్దగా పురోగతిని సాధించలేకపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఛత్తీస్‌గఢ్‌లోని కేంద్ర బలగాలు దేశ సరిహద్దులకు వెళ్లాయి. దీంతో.. ఉన్నఫళంగా ఆపరేషన్ కర్రెగుట్టలకు బ్రేక్ పడింది. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్ బలగాలు సైతం అబూజ్‌మఢ్‌పైనే ఎక్కువగా ఫోకస్ చేశాయి. కర్రెగుట్టల్లో 30కి పైగా భారీ కొండలు ఉండగా.. అప్పట్లో భద్రతాబలగాలు నీలం కొండ(సరాయ్), దోబే కొండలు, ఆలుబాకల్లో మూడు బేస్ క్యాంపులను ఏర్పాటు చేశాయి. వెయ్యి మంది మావోయిస్టులు తలదాచుకున్న ఓ కలుగును గుర్తించాయి. అంతకు మించితే.. పెద్దగా పురోగతి సాధించింది లేదు. శుక్రవారం ఉదయం భద్రతాబలగాల బేస్ క్యాంపులపై మావోయిస్టులు మెరుపు దాడులు చేసినట్లు సమాచారం. "కేంద్ర బలగాలు కొత్త క్యాంపును ఏర్పాటు చేసే క్రమంలో కర్రెగుట్టల్లోకి వెళ్లాయి. ఆ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దానికి ప్రతిగా భద్రతాబలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. సుమారు గంట పాటు కాల్పులు కొనసాగాయి. ఇరువైపులా ప్రాణనష్టం జరిగిన దాఖలాలు కనిపించడం లేదు" అని ఓ అధికారి 'సాక్షి డిజిటల్'కు వివరించారు.

**ఇంకా 400 మంది మావోయిస్టులు?**

తాజా ఘటనతో కర్రెగుట్టల్లో ఇంకా 400 మంది దాకా మావోయిస్టులు తలదాచుకుని ఉంటారని కేంద్ర బలగాలు భావిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్‌కౌంటర్ల సందర్భంలోనూ పీఎల్‌జీ దళ కమాండర్లు మృతిచెందారని, ఇప్పుడు కూడా హిడ్మా నేతృత్వంలోని పీఎల్‌జీ ఒకటో బెటాలియన్ దళానికి చెందిన మావోయిస్టులు కర్రెగుట్టల్లోని కొండల్లో తలదాచుకుని ఉంటారని అభిప్రాయపడుతున్నాయి. తాజా ఘటనతో పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. అయితే.. మొంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో కర్రెగుట్టల్లో నడక కష్టంగా మారిందని, బురద, ఊబులతో ప్రమాదం పొంచి ఉందని బలగాలు భావిస్తున్నాయి. కూంబింగ్ మార్గాల్లో విష సర్పాలు కనిపిస్తున్నట్లు చెబుతున్నాయి. దాంతో.. డ్రోన్ల సాయంతో కూంబింగ్‌కు సన్నాహాలు చేస్తున్నాయి.

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది



'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన దేశం నిజమైన బలం ఏంటో శత్రుదేశానికి తెలిసిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ తన శత్రుదేశ భూభాగంలోకి ప్రవేశించి దాడి చేయగలదన్న స్పష్టమైన సందేశాన్ని ప్రపంచానికి పంపిందన్నారు. 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచమంతా చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది' అని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు.

# టెండర్లు లేకుండానే పనులు

**మెదక్ :** అన్ని విషయాలు అధికారులకు తెలిసిన అక్కడ ఏమి జరగట్లేదు అంత నిజాయితీగానే జరుగుతుంది అన్నట్టు వ్యవహరి స్తున్నారు. చిన్న కరెంటు మీటర్ నుంచి విద్యుత్ కనెక్షన్ కావాలనుకున్న నిబంధనల కంటే ఎక్కువ మామూళ్ళు ముట్ట చెప్పాల్సిం దే. ట్రాన్స్ఫార్మర్, ప్రభుత్వ కార్యాలయాలు, అనధికార వెంచర్లు.రైస్ మిల్లులు విషయానికి వస్తే ఈ అంచనాలు అంకెలు అధికారు లు కాంట్రాక్టర్లు కలిసి ఎంత చెబితే గంతే అంటున్నారు విద్యుత్ వినియోగదారులను నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు చూడడమే మానేసింది.ఈ అంశాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకుం టూ జిల్లాలో కాంట్రాక్టర్ లతో అధికారుల కుమ్మక్కుఅనే శీర్షిక గురువారం నాడు వెలువడింది పాఠకులకు తెలిసిందే ముఖ్యంగా విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మ క్కు సంఘటన లో భాగంగానే ప్రధానంగా జిల్లా కేంద్రంలో డిఈ కనుసన్నల్లో పనులు కాంట్రాక్టర్ల దగ్గర పర్సెంటేజి తీసుకొని పనులు అప్పచెప్పి సొమ్ముచేసు కుంటున్నట్లు కొంత మంది సహచర కాంట్రాక్టర్ లు చెబుతున్న మాట .కాంట్రాక్టర్ లతో దావత్ పేరిట విందులు, వినోదాల తో పాటు కమీషన్ తీసుకొని ప నులు చేస్తున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ముఖ్యంగా పేట జిల్లా కేంద్రంలో చేనేత భవనానికి ఎలాంటి టెండర్లు స్వీకరించకుండానే కమీషన్ తీసుకొని ఒకే కుటుం బానికి చెందిన ముగ్గురు అన్నదమ్ముల్లో ఒక్కరికే పనులు అప్పగించడం వెనుక ఉన్న అంతరిమేమిటో అధికారులు చెప్పాలి . ఇదిలా ఉండగా మద్దూరు, కోస్గి మండలాలకు చెందిన కాంట్రాక్టర్లుకు పనులు అప్పచె ప్పటం పరిపాటిగా మారింది. ఏది ఏమైనా సరే నాకు మామూళ్ళు వస్తున్నాయా..? లేదా?అన్నది ఆయనకు ఆయనే పొరపాటుగా మారినట్లు తెలుస్తుంది. మక్తల్ నియోజకవర్గంలో విద్యుత్ పనుల విషయంలో సంబంధిత అధికారులపై ఓ హైదరాబాద్ కాంట్రాక్టర్ ఆర్టీఐ కింద సమాచారం ఇవ్వమని దరఖాస్తు చేయగా సమాచారం ఇవ్వకపోగా ఆ విషయమై డి ఇ స్వయంగా తన వాహనంలో సంబంధిత ఏఈ లు, ఏ డి లను వెంట తీసుకుని వెళ్లి ఆ కాంట్రాక్టర్ తో పరిష్కారం చేసుకొన్నట్లు బహిరంగంగా ఇతర కాంట్రాక్టర్ లు చర్చించుకుంటున్నారు.మరి ఇంత బహిరంగంగా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా అటువంటి వినియోగదారులకు మాత్రం



చుక్కలు చూపిస్తున్నారు. కాసులు కురిపిస్తున్న అనధికార వెంచర్లు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ శాఖ అధికారి తన జేబుల్లోకి వేసుకొంటుంటే మరి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సూపరింటెండెంట్ అధికారికి తెలియకుండా పనులు ఎలా చేస్తారని మిగతా కాంట్రాక్టర్లు చర్చించుకుంటున్నారుఏది ఏమైనా ఇంతవిద్యుత్ శాఖలో ఇన్ని అక్రమాలు చోటు చేసుకుంటుంటే చోద్యం చూస్తున్నారా అని విమర్శ లు సైతం ఉన్నాయి. విద్యుత్ వినియోగదారులు ఏమైపోయినా పర్వాలేదు సంబంధిత అధికారులు మాత్రం కాంట్రాక్టర్లు బాగుపడితే చాలు అన్నట్టుఉంది .నారాయణపేట జిల్లాలో విద్యుత్ అధికారుల తీరు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ఈ అంశంపై వినియోగదారులు సైతం తీవ్ర నిరాశకు గురి అవుతున్నప్పటికీ వారిని ఓదార్చే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాం గం నియమ నిబంధనలను అమలు చేస్తూ అడుగులు వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు చెబుతున్న మాట. కాంట్రాక్టర్ల కు ఎవరికి ఏ రకమైనటువంటి పని కావలసి ఉన్న ఆ పనికి సంబం ధించి టెండర్ వేయవలసి ఉంటుంది. ఈ శాఖలో ఆ నిబంధనలు ఏం చెల్లవు. పోస్టల్ డిపార్ట్మెంట్ పోస్టులో డీటెయిల్ రాకుండా అన్ని అక్కడే కార్యాలయంలో కార్యక్రమం అంతా పూర్తి చేసినప్పటికీ అక్కడే పోస్టల్ నుంచి వచ్చినట్టు టెండర్లు తీస్తారు నచ్చిన వారికి ఇస్తారు.. అంతా ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది ఇక్కడ ఎవరికి ఏ పని కావాలో ఉన్నత అధికారులు మాత్రమే నిర్ణయిస్తారు. ప్రజాప్రతినిధులు సైతం ఇందుకు మద్దతు పలుకుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ విధానానికి ఇచ్చేవరకు నియమ నిబంధనలకు స్వాగతం పలకాలని కాంట్రాక్టర్లతోపాటు వినియోగదారులు ఆసక్తి కనపరుచు తున్నారు. ఇంత బహిరంగంగా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా పనులు చేస్తుంటే విజిలెన్స్ అధికారులు నిద్ర పోతున్నారా అనే విమర్శలు సైతం ఉన్నాయి ఇకనైనా అనధికార టెండర్ల పనులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆ ఐదు జిల్లాల్లో ముందుగా వరికొనుగోళ్లు

**ఖమ్మం :** మొంథా తుఫాను ప్రభావంతో ఉత్పన్నమైన పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని.. నష్టపోయిన జిల్లాల్లో ముందుగా కొనుగోళ్లు ప్రారంభించాలని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. అధికారుల సెలవులను రద్దు చేసి.. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, 24 గంటల పరిస్థితిపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న అత్యవసర పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత అప్రమత్తత ప్రకటించింది. గురువారం నాడు మంత్రులు.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు , ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి, రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు తక్షణమే చేపట్టాల్సిన సహాయక చర్యలు, ధాన్యం సేకరణ ప్రక్రియపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా వరి కోతల కాలంలో అనుకోకుండా ఏర్పడిన ఈ ఘటపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రతి గింజనూ కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు.తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ముందుగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, హన్మకొండ లాంటి జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి.. వారికి పూర్తి బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు.



అధికారులు ఎవరైనా సెలవులను రద్దు చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించాలని.. నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ప్రతి 24 గంటలకు ఒకసారి రోజువారీ నివేదికలను కలెక్టర్లకు అందించాలని, పౌర సరఫరాల విభాగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక 24 గంటల మానిటరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండేలా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఆదేశించారు.చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. స్థానికులను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను మళ్లించాలని, అవసరమైతే ధాన్యాన్ని సమీపంలోని ఫంక్షన్ హాళ్లు లేదా ఇతర సురక్షిత ప్రదేశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# 2 గంటలకు 11 కోట్లు

**హైదరాబాద్ :** ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఒక్క సలహా కోసం రూ.11 కోట్లు డిమాండ్ చేసిన ఘటన చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఇంజనీరింగ్ కంపెనీ కొత్త ప్రొడక్ట్ మార్కెటింగ్ కోసం ఆయన సలహా కోరగా.. కేవలం రెండు గంటల కన్సల్టేషన్ కోసం ఈ భారీ మొత్తం అడిగినట్లు సమాచారం. 2019లో వైఎస్సార్‌సీపీకి వ్యూహకర్తగా పనిచేసి తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన ప్రశాంత్ కిషోర్, ప్రస్తుతం రాజకీయాలతో పాటు వ్యాపార, సలహా రంగాల్లోనూ కొనసాగుతున్నారు. అయితే ఈ ఫీజు వివరాలు బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది.ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తన వృత్తిపరమైన సేవలకు తీసుకునే భారీ ఫీజు గురించి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారాయి. కేవలం ఒక్క సలహా కోసం ఆయన ఏకంగా రూ. 11 కోట్లు డిమాండ్ చేశారని.. ఆ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నానని ఆయన ఇటీవల స్వయంగా వెల్లడించారు. ప్రశాంత్ కిషోర్ ఈ సలహా సేవలను హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు అందించినట్లు తెలుస్తోంది.నవయుగ కంపెనీ తమ నూతన ఉత్పత్తిని



మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు అవసరమైన వ్యూహాలు, సలహా కోసం ప్రశాంత్ కిషోర్ నుంచి కన్సల్టేషన్ కోరింది. వారి ఉత్పత్తిపై ఆలోచనలు పంచుకోవడం, మార్కెటింగ్ టిప్స్, వ్యూహాత్మక సలహా అందించడానికి ప్రశాంత్ కిషోర్ కేవలం రెండు గంటల సమయాన్ని వెచ్చించినందుకు గాను ఈ భారీ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది ఆయన వ్యూహకర్తగా వ్యక్తిగత బ్రాండ్‌కు ఉన్న అపారమైన విలువను స్పష్టం చేస్తుంది.ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం బిహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీని స్థాపించి చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నారు. తన రాజకీయ కార్యక్రమాలకు నిధులు ఎక్కడ నుంచి వస్తున్నాయని ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో ఆయన ఈ ఆదాయ వివరాలను ఇటీవల బయటపెట్టారు. తాను అందుకున్న ఫీజుపై జీఎస్టీ , ఆదాయ పన్ను సక్రమంగా చెల్లించి, మిగిలిన మొత్తాన్ని తన పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన ధైర్యంగా ప్రకటించారు. డొల్ల కంపెనీల నుంచి నిధులు వస్తున్నాయనే ఆరోపణలను ఆయన బలంగా తిప్పికొట్టారు. ప్రశాంత్ కిషోర్ గతంలో 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా పనిచేసి.. ఆ పార్టీ ఘన విజయానికి కీలక భూమిక పోషించారు. దీని ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు విశేష ప్రాచుర్యం లభించింది. ప్రశాంత్ కిషోర్ ఈ అసాధారణ సంపాదన కేవలం ఎన్నికల వ్యూహాలకే పరిమితం కాకుండా.. కార్పొరేట్ రంగంలో కూడా ఆయన వ్యూహాత్మక సలహాకు ఉన్న అత్యధిక డిమాండ్‌ను తెలియజేస్తుంది.

## రైతులను నట్టేట ముంచిన తుఫాను

-మొదటిపేజీ తరువాయి

2,82,379 ఎకరాల్లో దెబ్బతినగా, పత్తి పంట 1,51,707 ఎకరాల్లో నష్టపోయింది.నష్ట తీవ్రత జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నష్టం జరిగింది. ఈ ఒక్క జిల్లాలోనే సుమారు 1,30,200 ఎకరాల్లో పంట దెబ్బతింది. తర్వాత ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 52,071 ఎకరాల్లో పంట మునిగింది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోనూ నష్టం తీవ్రంగా ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి. సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రాథమిక అంచనాలు అందిన తరువాత, ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. నష్టపోయిన రైతులకు ఎంత పరిహారం ఇవ్వాలన్న దానిపై సీఎంతో చర్చించిన తర్వాతనే తుది నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి తుమ్మల వెల్లడించారు. తక్షణ సాయంగా రూ.10 వేల పరిహారాన్ని మంత్రి ప్రకటించారు. పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో లక్షల ఎకరాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. వరి కోత సమయంలో నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి పూర్తిగా తగ్గుతుందనే భయం వారిని వెంటాడుతోంది. కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం సైతం కొట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో ఒక మహిళా రైతు వీడియోను షేర్ చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన తారవ్వ అనే మహిళా రైతు అధికారుల కాళ్లు పట్టుకుని ఆవేదన వ్యక్తం చేయడం, ఈ భారీ వర్షాలు రైతులకు ఎంతటి నష్టాన్ని మిగిల్చాయో అర్థం చేసుకోవడానికి ఒక నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం ఏ మాత్రం సరిపోదని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టం నీటిపాలైన రైతులను ఆదుకోవాలంటే, ఒక్కో ఎకరాకు కనీసం రూ.50 వేల పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.కేవలం పరిహారం మాత్రమే కాకుండా, ఈ కష్టకాలంలో రైతులకు ప్రభుత్వం అదనపు భరోసా కల్పించాలని ఆమె అభిప్రాయపడ్డారు. యాసంగి పంటల సాగు కోసం రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని, తక్షణమే రైతు భరోసా సాయాన్ని విడుదల చేయాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

**ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పర్యటన**

తుపాను బాధితులకు భరోసా ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. సీఎం పర్యటన తుపాను ప్రభావిత జిల్లాల్లో జరుగుతుందని మంత్రి తుమ్మల గతంలోనే ప్రకటించారు. దానిలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు గ్రేటర్ వరంగల్‌లో విస్తృతంగా పర్యటించాన్నారు. హైదరాబాద్ బేగంపేట నుంచి మధ్యాహ్నం 12:45 గంటలకు బయలుదేరిన సీఎం, ముందుగా హుస్నాబాద్, వరంగల్‌లో వరద దెబ్బతిన్న ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు ఆ తర్వాత, వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు మధ్యాహ్నం 1:45 గంటలకు చేరుకున్నారు. అక్కడ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి వరంగల్ నగరంలోని మూడు ప్రధాన కాలనీలలో పర్యటించారు. ముంపుకు బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు.

## టైం ఫీజ్!

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ పిటిషన్లపై స్పీకర్ విచారణలు జరుగుతున్నాయి. స్పీకర్ ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్యేల విచారణలు పూర్తి చేశారు. మిగతా ఆరుగురి విషయంలో షెడ్యూల్ విడుదల కాలేదు. జూలై 31న జస్టిస్ బెంచ్ జారీ చేసిన తీర్పులో ఎమ్మెల్యేలు విచారణను వాయిదా వేయకూడదు. మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలి అని ఆదేశించింది. అక్టోబర్ 24 నుంచి చేసిన విచారణలు కూడా పూర్తి కాకపోవడంతో, స్పీకర్ మిగతా కేసులకు 'విస్తృత విచారణ అవసరం' అని చెబుతూ మరో 8 వారాల సమయం కోరారు. ఈ అభ్యర్థనపై సుప్రీంకోర్టు త్వరలో విచారణ జరుపనుంది.ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణోల వివాదాస్పదంగా మారింది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు కానీ సాంకేతికంగా వారు బీఆర్ఎస్ సభ్యులుగానే ఉన్నారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం వారు పార్టీ మారితే స్పీకర్ అనర్హతా వేటు వేయాల్సి ఉంటుంది. అయితే నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలన్నది స్పీకర్ ఇష్టం. గడువు లేదు. దీనిపై సుప్రీంకోర్టు.. స్పీకర్ కు మూడు నెలల గడువు పెట్టింది. విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. విచారణ నెమ్మదిగా సాగుతోంది. మొదట అందరికీ ..అంటే ఫిరాయించిన పది మందికి నోటీసులు జారీ చేశారు. వారిలో ఎనిమిది మంది మాత్రమే వివరణ ఇచ్చారు. కడియం శ్రీహరితో పాటు దానం నాగేందర్ ఎలాంటి వివరణలు ఇవ్వలేదు. వారు ఇంకా గడువు కోరుతున్నారు.మరోవైపు మిగతా ఎనిమది మంది మాత్రం తాము పార్టీ మారామని ఎవరు చెప్పారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. సీఎంను మర్యాదపూర్వకంగా కలిశామని.. తాము పార్టీ మారలేదని.. చెబుతున్నారు. పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని అంటున్నారు. వారు కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దానం నాగేందర్ మాత్రం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కడియం శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ తరపున ఎంపీగా గెలిచారు. ఈ క్రమంలో .. అసలు ఉపఎన్నికలు రాకుండా స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సుప్రీంకోర్టు గడువు ఇస్తే.. ఆ రెండు నెలల తర్వాత అయినా ఏదో ఓ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

## సీనియర్లకు కీలక పదవులు

-మొదటిపేజీ తరువాయి

చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు పదవులకు కేబినెట్ హోదా కల్పించడం గమనార్హం.కొంతకాలంగా మంత్రివర్గంలో చోటు కోసం ఈ ఇద్దరు సీనియర్ నేతలు ఎదురుచూస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో, వారిని సంతృప్తిపరిచేందుకే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి అనుభవాన్ని ప్రభుత్వానికి ఉపయోగించుకోవడంతో పాటు, పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లయింది.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతానికి చాలా శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. మైనార్టీ సంక్షేమం, విద్యా, హోంశాఖ అన్నీ కూడా రేవంత్ తన వద్దే ఉంచుకున్నారు. ఇందులో ఏ శాఖను ఆయనకు ఇస్తారనే ఆసక్తి నెలకొంది. అయితే మైనార్టీ సంక్షేమ శాఖ లేదా క్రీడా శాఖ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. 1963 ఫిబ్రవరి 8న అజారుద్దీన్ హైదరాబాద్‌లో జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య, నిజాం కాలేజీలో బీకాం పూర్తి చేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టి ప్రత్యేకమైన స్టైల్‌తో గుర్తింపు తెచ్చారు. అరంగేట్రం చేసిన తొలి మూడు టెస్టుల్లోనే సెంచరీలతో అప్పట్లో రికార్డుల మోత మోగించారు. అరంగేట్రం చేసిన ఐదేళ్లకే టెస్టు కెప్టెన్ అయ్యారు. 16 ఏళ్లపాటు క్రికెట్ ఆడిన అజారుద్దీన్ అద్భుతమైన విజయాలు సొంతం చేసుకున్నారు. తర్వాత అనూహ్యమైన మ్యాచ్‌ఫిక్స్ కేసులో ఇరుక్కొని ఆటకు దూరమయ్యారు. 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరిన అజారుద్దీన్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత తెలంగాణలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ మధ్య ఆయన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా మండలికి పంపించింది. ఇప్పుడు మంత్రి పదవితో గుర్తింపు తీసుకొచ్చింది.

**ఏ శాఖ ఇచ్చినా ఓకే: మంత్రి అజారుద్దీన్**

తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ ఇవాళ(శుక్రవారం) ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు.. అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు.

# దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసి ది ఎనలేని కృషి


**- ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేసిన ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్**

**- కార్మికుల ఎజెండానే ఏఐటియుసి జండా-ఏఐటియుసి నాయకులు.**



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ అక్టోబర్: 31** దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసి ది ఎనలేని కృషి ఉందని , కార్మికుల ఎజెండానే ఏఐటియుసి జండా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికవర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటియుసి చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటియుసి ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారని వాటిని ఎదుర్కోవాలంటే పోరాటం వల్లనే సాధ్యమవుతుందని వారు అన్నారు. నేడు సింగరేణి లో కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి చేసిన పోరాటాలేనని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడుకోవాలని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం మరిన్ని పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు నాయిని శంకర్, లెనిన్, నవీన్, పొన్నం రంజిత్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అవతరణ నేపథ్యం



ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ గా మారింది. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు కృషి సాకారం అయిన నిజమైన దినం. ఆ రోజునే ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటూ వచ్చారు. 2014 జూన్ 2న రాష్ట్రం విడిపోయిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం సంప్రదాయంగా వస్తున్న అవతరణ దినోత్సవానికి స్వస్తి పలికి, జూన్ 2న నవ నిర్మాణ దీక్షలను చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఎప్పుడు జరపాలో తెలపాలని చంద్రబాబు హయాంలో అధికారులు కేంద్ర హెూం శాఖను కోరారు. దీనిపై కేంద్ర హెూం శాఖ .. ఆంధ్రప్రదేశ్ ఒరిజనల్ బ్రాండ్ ఇమేజ్‌ను కోల్పోకుండా ఉండాలంటే గతంలో లాగానే నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించు కోవాలని స్పష్టం చేసింది. అలా విడిపోయిన నాలుగు రాష్ట్రాలు ఆ విభజన తేదీ నాడే అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని, అసలు రాష్ట్రాలు మాత్రం పాత అవతరణ తేదీ నాడు దినోత్సవాలనే చేసుకుంటున్నాయని కేంద్ర హెూంశాఖ స్పష్టం చేసింది. ఫలితంగా నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఆచరిస్తున్నది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా.. 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం అయిన నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్రం .. ఆంధ్రప్రదేశ్‌గా మారింది. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది. 2014 జూన్ 2న రాష్ట్రం విడిపోయాక.. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపు కోవడం ఆనవాయితీ గా మారింది. మద్రాసు ప్రెసిడెన్సీలో 40 శాతం జనసంఖ్య, 58 శాతం రాష్ట్ర విస్తీర్ణం తెలుగు వారిదే. రాష్ట్ర రాజకీయాలలో తమకు పలుకుబడి లేదని, తమిళుల చేత అవహేళనకు గురౌతున్నామన్న భావన తెలుగు వారిలో మెదలైంది. 1911లో ఆనాటి వార్తా పత్రికల వ్యాసాల ద్వారా, సంపాదకీయం ద్వారా తెలుగు ప్రజలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ మొదలైంది. 1911 చివరి నాటికి ప్రత్యేక రాష్ట్ర చర్చ ఊపందుకుంది. తమిళులలో మాత్రం ఈ ప్రతిపాదనకు వ్యతిరేకత వ్యక్తమైయ్యింది. పట్టాభి సీతారామయ్య మాత్రం ఆంధ్ర ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని సూచించారు. తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఏర్పడాలనే అభిప్రాయాలు ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి వినబడు తుండేది. 1938 లో ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య, సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పడే అవకాశాల గురించి మాట్లాడారు. 1940లో, 1942లో ఆంధ్ర నాయకులు సమైక్య తెలుగు రాష్ట్రం గురించి తమ ఆశాభావాలను వ్యక్తం చేశారు. హైదరాబాద్ సంస్థానం విమోచన తర్వాత సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు అవకాశాలు పెరిగాయి. 1949 లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు చేశారు. 1951 లో కూడా కాంగ్రెస్ అఖిల భారత సమావేశాలలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు విశాలాంధ్ర విషయాన్ని ప్రస్తావించారు. పొట్టి శ్రీరాములు అక్టోబర్ 19, 1952లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 50రోజుల నిరాహార దీక్ష తరువాత, మద్రాసును వదులుకొంటే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సాధ్యపడుతుందని ప్రధాని నెహ్రూ ప్రకటించారు. పొట్టి శ్రీరాములు అందుకు అంగీకరించ కుండా తన నిరాహార దీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్నారు. ఆయన ఆత్మార్పణ తరువాత ఆంధ్ర ప్రాంత జిల్లాల్లో పెద్దయెత్తున హింసాకాండ చెలరేగింది. మద్రాసు నగరాన్ని మినహాయించి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు. ఆర్థికపరమైన, పాలనా పరమైన విషయాలను దృష్టిలో ఉంచుకొని విభజన ప్రక్రియలో అవసరమైన సిఫారసులు చేయడానికి జస్టిస్ కైలాసనాథ్ వాంచూను ప్రత్యేకాధికారిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. వాంచూ నివేదిక ప్రకారంగా ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును 1953 మార్చి 25న నెహ్రూ ప్రకటించారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు ప్రకటనతో రాయలసీమ శాసనసభ్యులు రాజధాని విషయంలో శ్రీబాగ్ ఒడంబడికను పాటించాలని కోరారు. ఆచార్య రంగా నాయకత్వంలోని కృషిక్ లోక్‌పార్టీ తిరుపతిని ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా చేయాలని కోరారు. కమ్యూనిస్టులు విజయవాడను రాజధానిగా చేయాలని కోరారు. చివరకు కర్నూలును ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిగా అందరూ ఒప్పుకున్నారు. 1953 వ సంవత్సరం ఇదే రోజు పదకొండు తెలుగు మాట్లాడే జిల్లాలు కలిసి ప్రత్యేక రాష్ట్రంగా అవతరించాయి. అంతకు ముందు ఇవి మద్రాస్ రాష్ట్రంలో ఉండేవి. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు పనిచేసారు. అనంతరం 1956 నవంబర్ ఇదే రోజున నిజాంపాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పై ఒత్తిడి పెరిగింది. కాంగ్రెసు, కమ్యూనిస్టులతో సహా అన్ని ప్రముఖ రాజకీయ పార్టీలూ దీనిని సమర్థించడంతో విశాలాంధ్ర స్వప్నం నిజమయే రోజు దగ్గర పడింది. 1953 డిసెంబరులో సయ్యద్ ఫజల్ ఆలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషను ఏర్పాటయింది. 1955 సెప్టెంబర్ 30 న తన నివేదిక సమర్పించింది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అది సమర్థించింది. మరాఠీ మాట్లాడే ప్రాంతాలను మహారాష్ట్ర లోను, కన్నడం మాట్లాడే ప్రాంతాలను కర్ణాటక లోను కలిపి తెలుగు మాట్లాడే ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని సూచించింది. అయితే ఐదు సంవత్సరాల తరువాత రాష్ట్ర శాసనసభలో మూడింట రెండు వంతులు సభ్యులు ఒప్పుకుంటే,ఆంధ్రతో విలీనం చెయ్యవచ్చని కూడా సూచించింది. కమిషను సూచనలను ఆహ్వానించి, ప్రత్యేక రాష్ట్రవాదనను సమర్థించిన వారిలో కె.వి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి ప్రముఖులు. హైదరాబాద్ శాసనసభలో అధిక శాతం సభ్యులు ఆంధ్ర ప్రదేశ్‌ను సమర్థించారు.శాసనసభలో ఈ విషయంపై చర్చ జరిగినపుడు, 103 మంది సభ్యులు ఆంధ్ర ప్రదేశ్‌కు మద్దతు తెలుపగా, 29 మంది మాత్రమే వ్యతిరేకించారు. 15 మంది తటస్థంగా ఉండి పోయారు. ఆంధ్రప్రదేశ్‌ను సమర్థించిన ప్రముఖ నాయకులలో అప్పటి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణా రావు, మాడపాటి హనుమంత రావు, స్వామి రామానంద తీర్థ మొదలైనవారు ఉన్నారు. దీని నివేదికపై తెలంగాణ, విశాలాంధ్ర వాదులు తమతమ వాదనలను తీవ్రతరం చేసారు. కమ్యూనిస్టులు తీవ్రంగా ప్రతిస్పందిస్తూ, హైదరాబాదు శాసనసభకు రాజీనామా చేసి, ఈ విషయంపై ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. కాంగ్రెసు అధిష్ఠానం కూడా ఆంధ్ర ప్రదేశ్‌నే సమర్థించి, ఆంధ్ర, తెలంగాణా నాయకులను తమ విభేదాలను పరిష్కరించు కొమ్మని ఒత్తిడి చేసింది. 1956 ఫిబ్రవరి 20 న ఢిల్లీలో రెండు ప్రాంతాల నాయకులు సమావేశ మయ్యారు. తెలంగాణా తరపున బూరుగుల రామకృష్ణా రావు, కె.వి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, జె.వి.నర్సింగ్ రావు పాల్గొనగా, ఆంధ్ర తరపున బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతులచ్చన్న, అల్లూరి సత్యనారాయణ రాజు సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ విధంగా అనేక చర్చలు, సంప్రదింపుల అనంతరం 1956 జూలై 19 న వారిమధ్య పెద్ద మనుషుల ఒప్పందం కుదిరింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమైంది. 1956 నవంబర్ 1న అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవించింది. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. అప్పటి వరకు హైదరాబాద్ ముఖ్య మంత్రిగా ఉన్న బూరుగుల రామకృష్ణా రావుకు కేరళ గవర్నరు పదవి లభించింది. ఆంధ్ర రాష్ట్ర గవర్నరు అయిన సి.ఎం.త్రివేది, ఆంధ్రప్రదేశ్ తొలి గవర్నరుగా కొనసాగాడు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంను నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారింది. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపు పొందింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన సాకారమైన దినమిది. ఆ రోజునే ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపు కుంటూ వచ్చారు. రెండు రాష్ట్రాలు విడి పోయిన తరువాత రాష్ట్ర విభజన జరిగిన జూన్ 2 వ తేదీన అపాయింట్ డే గా ప్రకటించి ప్రతి సంవత్సరం 2 వ తేదీ నుంచి జూన్ 8 వరకూ నవ నిర్మాణ దీక్ష పేరుతొ ఉత్సవాలు చేస్తూ వచ్చేది గత ప్రభుత్వం అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం జరుపు కోవడం లేదు. జగన్ సీఎం అయినాక నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా నిర్ణయించి పాటించగా, ప్రస్తుత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం నవంబర్ 1నే జరపాలని నిర్ణయించింది.

# సంపాదకీయం

## బీసీ ఉద్యమానికి.. తాత్విక పునాదులు ఉన్నాయా?

ప్రపంచంలో ఏ లక్ష్యమైనా గమ్యం చేరుకోవాలంటే అది ప్రజా ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందనేది చరిత్ర చెబుతున్న సత్యం. అమెరికా, ఫ్రెంచ్, రష్యా విప్లవాలైనా, భారత స్వతంత్ర పోరాటమైనా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమమైన ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందిన తర్వాతనే గమ్యాన్ని చేరుకున్నాయి. అయితే లక్ష్యం, గమ్యాన్ని చేరుకోవాలంటే దానికి ఒక తాత్విక పునాది, భావజాల విస్తరణ అవసరం. తమిళనాడులో పెరియార్ రామస్వామి నాయకర్ స్వాభిమాన ఉద్యమం ద్వారా ఆత్మగౌరవం, విద్యా, సమానత్వం కోసం ఉద్యమించాడు. ఆయన వెనుకబడిన తరగతుల తాత్విక ఉద్యమాల ప్రభావంతో ద్రవిడ రాజకీయాలు ఉద్భవించాయి. 1949లో అన్నాదురై డీఎంకే పార్టీని స్థాపించి 1967లో తొలి బీసీ ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత కరుణానిధి, స్టాలిన్ ముఖ్యమంత్రులు కాగలిగారు. ఈ ద్రవిడ ఉద్యమ నేపథ్యంలోనే ఏఐఏడీఎంకే నుంచి ఎంజీ రామచంద్రన్ ముఖ్యమంత్రి అయ్యారు. వారు బీసీలకు 69 శాతం రిజర్వేషన్లు సాధించుకోగలిగారు. ఇక కేరళ రాష్ట్రంలో శ్రీ నారాయణ గురు 'శ్రీ నారాయణ గురు ధర్మ పరిపాలన యోగం' స్థాపించి వెనుకబడిన తరగతుల సామాజిక, విద్య, ఆర్థిక ఉన్నతి కోసం ప్రయత్నిస్తూ వారిలో తాత్విక పునాదిని ఏర్పరిచారు. అందుకే పినరాయ్ విజయన్ లాంటి బీసీ నాయకులు ముఖ్యమంత్రులు కాగలిగారు. కర్ణాటకలో దేవరాజ్ ఉర్సు బీసీ, దళిత, అల్పసంఖ్యాక ఉద్యమానికి పునాది వేశాడు. అందువల్లే, ఉర్సు, సిద్ధరామయ్య లాంటి బీసీ నాయకులు ముఖ్యమంత్రులు కాగలిగారు. రామ్ మనోహర్ లోహియా సోషలిస్టు ఉద్యమాలు ఉత్తర భారతదేశంలో వెనుకబడిన తరగతులను రాజకీయంగా చైతన్య పరిచాయి. ఆయన తాత్విక నినాదం మండల కమిషన్‌కు పునాది అయింది. ఆ మండల్ కమిషన్ సిఫారసుల అమలు ఉద్యమానికి నాంది పలికి కర్పూరీ ఠాగూర్, ములాయిక్ సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్, అఖిలేష్ యాదవ్ లాంటి వారు ముఖ్యమంత్రులు కాగలిగారు. ఉత్తరప్రదేశ్‌లో కాన్సిరాం 1978లో బ్యాక్‌వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, 1981లో దళిత్ శోషిత్ సమాజ్ సంఘర్ష్ సమితి స్థాపించి అణగారిన వర్గాలను రాజకీయంగా చైతన్యపరిచి, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో బహుజనుల ప్రాతినిధ్యాన్ని పెంచి, 1995లో మాయావతిని ముఖ్యమంత్రిగా చేయగలిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, నేటి తెలంగాణ రాష్ట్రంలో గానీ అటువంటి వెనక బడిన తరగతుల పోరాట నేపథ్యంతో కూడిన తాత్విక పునాదులు ఏ మేరకైనా ఉన్నాయా? ఆ రకమైన భావజాలం ఏమైనా ఉందా? రాజ్యాధికారాన్ని అందుకునే స్థాయిలో ఇతర వెనుక బడిన తరగతుల తాత్విక పునాది గాని, భావజాల వ్యాప్తి గాని లేదు కాబట్టే 60 సంవత్సరాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, 10 సంవత్సరాల తెలంగాణాలో గాని ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం రెండు బిల్లులను అన్ని పార్టీల మద్దతుతో శాసనసభ ఆమోదిస్తూ గవర్నర్‌కు పంపడం, అది గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటం, తదుపరి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ జారీ చేయడం, అది గవర్నర్ సంతకం కాకుండా పెండింగ్‌లో ఉండటం, దీంతో 2018 పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపడం, అది పెండింగ్‌లో ఉండటంతో, ప్రభుత్వం జీవో- 9 ద్వారా ఎన్నికలు జరపాలని నోటిఫికేషన్ ఇవ్వడం ఆ లోపు హైకోర్టు ఇందుకు స్టే విధించడం, సుప్రీంకోర్టులో పిల్ వేయడం, ఆ కోర్టు హైకోర్టులోనే నిర్ణయించుకోండని పిల్ కొట్టివేయడం మనం చూస్తూనే ఉన్నాం.. ఈ పరిణామాలను చూసైనా బీసీలు గుణపాఠాలు నేర్చుకోవాలి. ఈ మొత్తం పరిణామాలలో తప్పు ఎవరిది? ఒప్పు ఎవరిది? రిజ ర్వేషన్ల సాధనకు అక్టోబర్ 18న 'బంద్ ఫర్ జస్టిస్'కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. పాల్గొన్నాయి. మరి అందరూ శాకాహారులైతే రొయ్యల పులుసు ఎక్కడ పాయే? అన్నట్లుంది వ్యవహారం. ఈ మొత్తం వ్యవహారంలో బీసీలు ఏం గుణపాఠం నేర్చుకున్నారు? ఏ పార్టీ వారైనా వారి వారి ప్రయోజనాల కోసమే నటిస్తున్నారు కానీ పూర్తి చిత్తశుద్ధి లేదనేది అర్థం చేసుకోవాలి. మనం ఏ లక్ష్యం కోసం పనిచేస్తున్నామో ఆ లక్ష్యం తాత్విక పునాదిని ఏర్పరచాలి. ఆ తాత్విక పునాదిపై భావ ప్రచారం జరగాలి. ఆ భావ ప్రచారం ప్రజా ఉద్యమంగా మారాలి. ఇక్కడ తెలంగాణ ఉద్యమాన్ని ఒక ఉదాహ రణగా తీసుకోవాలి. 1969 తొలి దశ ఉద్యమంతో తెలంగాణ ఏర్పాటు కాకపోవడానికి కారణం ప్రజల్లో ఆ భావ ప్రచారం లేకపోవడం, కానీ 2009లో జరిగిన మలిదశ ఉద్యమం అలా కాదు.. ఈ ఉద్యమాన్ని కళారూపాల పేర భావ ప్రచారం చేశారు.. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ద్వారా భావజాలం పుస్తక రూపేణా, కరపత్రాల రూపేణా, పత్రికల్లో వ్యాసాల రూపేణా, ప్రజల్లోకి వెళ్లగలిగింది. అప్పుడే ఆ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారింది. ఆ లక్ష్యం గమ్యాన్ని చేరుకుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అవతరించింది. మరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, తెలంగాణ రాష్ట్రంలో గానీ, బీసీ ఉద్యమానికి తాత్విక పునాది ఏ మేరకు ఏర్పడిందో బీసీ నాయకులు ప్రశ్నించుకోవాలి? బీసీ భావజాలం ఏ మేరకు గ్రామీణ ప్రాంతాలకు చేరుకుందో ఆత్మపరిశీలన చేసుకోవాలి? ప్రస్తుతం 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడంలో భాగంగానైనా బీసీల తాత్విక పునాదులు గట్టి పరచుకోవాలి. కరపత్రాలు, చిన్న చిన్న పుస్తకాలు, పత్రికల్లో వ్యాసాలు, జిల్లా, తాలూకా, మండల కేంద్రాలలో శిక్షణ తరగతుల రూపేణా భావజాలం గ్రామీణ ప్రాంతానికి చేరాలి. చివరగా శాంతియుత పద్ధతుల్లో ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి. అప్పుడే న్యాయవ్యవస్థ తీర్పులను అధిగమించే రాజ్యాంగ సవరణ పార్లమెంట్ ద్వారా చేయించుకోగలుగుతాం. ఆ దిశగా తెలంగాణలో మరో ప్రత్యేక ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి.

# ఘనంగా ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ అఖిల్ పుట్టినరోజు వేడుకలు





**కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటి సేవా కార్యక్రమాలు**

**సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా కుమారుడు డాక్టర్ అఖిల్ గుప్తా పుట్టినరోజు వేడుకలను కడ్తాల్ మండల కేంద్రంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల అఖిల్ కేకును కట్ చేసి అభిమానులకు నాయకులకు పంచిపెట్టారు. అనంతరం రోగులకు పాలు పండ్లు పంచిపెట్టారు. అనంతరం తులసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా, లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ తులసి మొక్క వలె అఖిల్ ఎంతో ఎత్తుకు ఎదిగి ముఖ్యంగా బీద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. తన తండ్రి ఉప్పల వెంకటేష్ గుప్త బాటలోని పయనించి పుట్టిన గ్రామానికి కల్వకుర్తి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బి రామకృష్ణ గుప్తా, వీరేంద్ర గుప్తా, పసుపుల వీరేష్ గుప్తా, గుద్దేటి సాయి గుప్తా, కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కదారి రామకృష్ణ, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, బి ఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్షాద్, నాయకులు కొప్పు కృష్ణ, సిద్దిగారి సురేష్, పోతుగళ్ల మహేష్, కొప్పు శ్రీకాంత్, సిద్దిగారి వెంకటేష్, అంజి, దాస్, బుచ్చిబాబు, వీరు, అమృతం పాండు, భరత్, వంశీ, ఒగ్గు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటి కార్యక్రమం




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా ప్రజల మధ్య ఐకమత్యం, సౌభ్రాతృత్వం మరియు సామాజిక సమగ్రతను పెంపొందించే ఉద్దేశ్యంతో శుక్రవారం ఎస్సై చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఐక్యత కోసం పరుగు(రన్ ఫర్ యూనిటి) కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,పెద్దలు,యువకులు,పాఠశాల విద్యార్థులు సిబ్బంది మీడియా ప్రతినిధులు తదితరులు మార్కెట్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ఎంతో ఉత్సాహంతో ఐకమత్యంగా పరుగు తీయడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి,ఎంపీ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ మాజీ ఎంపీటీసీ పార్వతి-కేదరినాథ్(తాజా మాజీ సర్పంచ్) కుమార్తె నవ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగ అశోక్ పటేల్ కుమారుడు కిషోర్ వివాహం శుక్రవారం నల్లంపల్లి చౌరస్తా లోని పటేల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది, ఈ వివాహానికి వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, డీసీసీబీ చైర్మన్ జైపాల్ రెడ్డి మండల నాయకులు,ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఊర్కొండ మండలంలోని గుండ్ల గుంటపల్లి గ్రామానికి చెందిన కర్నాటి లక్ష్మీ చంద్ర శేఖర్ గౌడ్ కూతురు పట్టు చీర కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, నాయకులు మనోహర్ రెడ్డి, వహీద్, కొండల్ తదితరులు ఉన్నారు.

# నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు**



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** నూతన దంపతులు తథాగత్ భగవాన్ బుద్ధుని చూపిన పంచశీల అష్టంగ మార్గాన్ని అనుచరిస్తూ అనుసరిస్తూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన స్థానిక సాక్షి రిపోర్టర్ మామిడి కుమారస్వామి -కరుణ దంపతుల కుమార్తె అక్షిత వివాహ వేడుకలు వారు తమ సమత సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి భగవాన్ బుద్ధుని చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో, పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు దూట రాజు, దుర్గం వెంకట నరసయ్య, దుర్గం లింగయ్య చందనగిరి శివప్రసాద్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, గన్న సాయి కృష్ణ, కుడుకా శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి

**విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం,**

**ఇటుక బట్టి యజమాని అలసత్వం.**

**నిండు ప్రాణాన్ని బలిగొన్న వైనం..**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,** పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ శివారులోని ఎమ్మెస్సార్ ఇటుక బట్టీలో గొర్ల కాపరి దాగటి మల్లేష్ విద్యుత్ షాక్ తో మృతి. ఇటుక బట్టీలకు పక్కనే ఉన్న గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన గొర్ల కాపరిగా . మల్లేష్ గొర్లు కాస్తూ అటువైపు వెళ్లిన క్రమంలో విద్యుత్ తీగలు నేలపై ఉండడంతో వెళ్లిన గొర్రెలను మలిపే ప్రయత్నంలో అటువైపు వెళ్లిన గొర్రె విద్యుత్ తీగకు తగలడం దాన్ని తప్పించే ప్రయత్నంలో గొర్రెతోపాటు వ్యక్తి మృతి చెందారు అని ప్రాథమిక సమాచారం.ఇటుక బట్టీ యాజమాని నిర్లక్ష్యం కారణంగా కిందికి ఉన్న విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే గొర్రెల కాపరి మృతి చెందాడు. తమ తప్పేమీ లేదంటు, ఎమ్మెస్సార్ బట్టి యజమాని, అలాగే విద్యుత్ శాఖ అధికారులు చెప్పడంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమానికి పూనుకున్నారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని ఉద్రిక్త పరిస్థితులను అదుపు చేశారు. పరిస్థితిని సమీక్షించారు.



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ జంబ్గి( కే) గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు బేలురీ బస్వరాజు రెడ్డి కూతురు వైష్ణవి వివాహం లింగంపల్లి లోని శ్వేత గార్డెన్ లో సాయివర్ధన్ రెడ్డి తో ఘనంగా జరిగింది మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జైపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,గ్రామా అధ్యక్షుడు రత్నారెడ్డి, గ్రామనికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహమ్మదాబాద్, గండీడ్ తహశీల్దార్ కార్యాలయలపై ఆకస్మిక పరిశీలన

**పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలంటూ ఆదేశాలు**



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మహబూబ్ నగర్ జిల్లా, మహమ్మదాబాద్ గండీడ్ మండల ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని లక్ష్యంగా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం మహమ్మదాబాద్ ,గండీడ్ తహశీల్దార్ కార్యాలయలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే వినతిపత్రాలు, భూభారతి వ్యవహారాలు, సాదా బైనమా ఫైళ్లను పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను వేగవంతంగా పరిష్కరించాలని తహశీల్దార్లు విద్యాసాగర్ రెడ్డి,మల్లికార్జునరావుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, కార్యాలయ హాజరు రిజిస్టర్, రికార్డు నిర్వహణ విధానాన్ని తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధికారుల పనితీరులో మార్పులు తీసుకురావాల్సిందేనని ఆయన హెచ్చరించారు. ప్రజా సేవలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని, ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని, జిల్లా పరిపాలన తరఫున అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు

# కల్వకుర్తి ఆర్టీసీ పార్కింగ్ లో భద్రత కరువు

**హెల్మెట్ లకు భద్రత లేదు బైక్ అద్దాలు దొంగిలించిన పార్కింగ్ వారికి సంబంధం లేదంటా**

**ఇంకెదుకు ఈ ఆర్టీసీ పార్కింగ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి ఆర్టీసీ పార్కింగ్ అక్రమాలకు నిలయంగా మారింది. హెల్మెట్ పోయిన వారికి సంబంధం లేదు..దానికి ఓ నోటీస్ అంటించారు. అయితే సరే అంటూ సర్దుకున్నాము. బైకు అద్దాలు తీసుకువెళ్లారు. దానికి బాధ్యత వారిది కాదన్నారు. బైకు దొంగిలించిన వారికి సంబంధం లేదని సమాధానం ఇస్తున్నారు. కల్వకుర్తి ఆర్టిసి పార్కింగ్ భద్రత ఉంటుందని ఉద్యోగస్తులు వ్యాపారస్తులు పరిసర గ్రామ ప్రజలు బైకులు పార్కింగ్ లో పెట్టి పనులు నిమిత్తం వెళుతూ ఉంటారు. వచ్చి చూసేసరికి హెల్మెట్ లు పోవడం జరుగుతుంది. బైకు అద్దాలు తీసుకు వెళుతారు. ఇదేంటి అని అడిగితే మాకు సంబంధం లేదని బుకాయిస్తున్నారు. దాంతో పాటు పార్కింగ్ లో పెట్టినటువంటి బైకుల వాహనాలో పెట్రోల్ తీసిన సందర్భాలు ఉన్నాయి. మూడు రోజుల క్రితం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన వ్యక్తి బైక్ పెట్టి చూసే సరికి బైకుకున్న అద్దాలు విప్పుకుని వెళ్లారు ఇదేంటి అంటే మాకు సంబంధం లేదని బుకాయించారు.ఇప్పటికే హెల్మెట్ లు పోయిన సందర్భాలు, దానికి తోడు పెట్రోల్ తీసినటువంటి సందర్భాలు ఉన్న యజమాని నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారు. కల్వకుర్తి ఆర్టీసీ పార్కింగ్ యజమాని, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఏక్తా దివాస్ ఘనంగా




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఏక్తా దివస్‌లో భాగంగా మండల కేంద్రం నుండి లింగాయపల్లి గేట్ వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో రన్ రన్ యూనిటీ ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పోలీసుల జరిగిన ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, అశ్వకర్ణిక్ అశోక్, నజీర్ వెంకటేష్, నరేష్, మహిళా పోలీస్ సంతోషి పాల్గొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాలను లక్ష్యంగా ఉండలాని తెలిపారు.

## నంచర్లలో ఫ్రైడే అండ్ డ్రైడే కార్యక్రమం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామపంచాయతీలో శుక్రవారం ఫ్రైడే అండ్ డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వి. శ్యామ్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం కొండమ్మ, ఆశా వర్కర్లు, సిబ్బంది వార్డువారిగా పర్యటించారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటిని తొలగించడం, దోమల పెంపకాన్ని అరికట్టడం పై ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రతి కుటుంబం పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఉప్పల అఖిల్ కి జన్మ దిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ అఖిల్ గుప్తా పుట్టినరోజు వేడుకలను తలకొండపల్లి మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ కి అరుదైన ప్రస్కారం

**ఎస్ ఐ జగన్మోహన్**



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** అతి కొద్దిమందిలో దొరికే అదృష్ట అవకాశం చిన్నంబావి మండల ఎస్సై జగన్మోహన్ కు దక్కింది. ఆయన జన్మదిన సందర్భంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం నాడు ఏర్పాటుచేసిన ఎస్. ఎ పోటీలలో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందడం చాలా సంతోషం. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. జిల్లా స్థాయిలో చిన్నంబావి మండలానికి పేరు తెచ్చినందుకు గాను మండలంలోని ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్,(రామగుండం)** ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పరకాల లక్ష్మీనారాయణ సోదరి సురువు భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం తమ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు, సమతా సైనిక దళ్ సభ్యులతో కలిసి మృతురాలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా భారతమ్మ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసానింపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు డాక్టర్ నంబయ్య, మహంకాళి సంపత్, సమతా సైనిక దళ్ నాయకులు గూడూరు లవన్ కుమార్, చందనగిరి శివప్రసాద్, గన్న మహేష్ మృతురాలి కుమారుడు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హయాంలో పటేల్ ఘనత మరుగునపెట్టారు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా :**భారత మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు.బిజెపి జిల్లా కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రారంభమైన ర్యాలీ వివేకానంద చౌరస్తా, శంకర్ గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా రాజీవ్ చౌరస్తాలో ముగిసింది.ఈ సందర్భంగా డి.నారాయణ మాట్లాడుతూ 1947లో స్వాతంత్ర్యానంతరం దేశంలోని 545 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత్ నిర్మించిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారేనని అన్నారు. నిజాం నవాబు ఆధీనంలోని హైదరాబాద్ విమోచనకు ఆయనే ప్రధాన కారణమని గుర్తుచేశారు.కాంగ్రెస్ పాలనలో పటేల్ గారి త్యాగాలకు తగిన గౌరవం దక్కలేదని విమర్శించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే పటేల్ గారికి సరైన గౌరవం లభించిందని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో గుజరాత్‌లో ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యత విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు.ప్రతి కార్యకర్త సర్దార్ పటేల్ చూపిన మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా మాజీ పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, పార్లమెంటు నాయకులు కేతూరి బుడ్డన్న, ఐక్యత యాత్ర కన్వీనర్ బచ్చు రాము, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, వారణాసి కల్పన, ఉపాధ్యక్షులు గొర్ల బాబురావు, కోశాధికారి బండారు కుమారస్వామి, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, యువమోర్చా రాష్ట్ర ప్రతినిధి కదిరే మధు, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులను రద్దు చేయాలి: మాసన్న




**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం తెచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసన్న డిమాండ్ చేశారు. వనపర్తి స్నేహ ఫుట్పాత్ వర్కర్స్ కేంద్రం ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని మాసన్న ఆవిష్కరించి మాట్లాడుతూ.. గతంలో కార్మికులు రోజుకు 16 గంటల నుంచి 18 గంటలు పనిచేసే వారన్నారు. ఏఐటీయూసీ పోరాటం ఫలితంగా పని దినం ఎనిమిది గంటలకు తగ్గించారన్నారు. లేబర్ కోడ్ల అమలులో భాగంగా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మెహక్కును హరించే కుట్ర చేస్తున్నారని, పని దినం 12 గంటలకు పెంచుతున్నారన్నారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని పోరాడుతున్న చలనం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన అమలు కావటం లేదన్నారు. స్వాతంత్రానికి ముందే ఏర్పడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని, కార్మికుల పక్షాన 106 ఏళ్ళగా పోరాడుతూ వస్తుందని ఇంత ఘన చరిత్ర మరే యూనియన్ కు లేదన్నారు. కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ పోరాడని అంశం లేదన్నారు. లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరడాల్సిన అవసరం ఉందన్నారు. కనీస వేతనం కోసం ఏఐటీయూసీలో చేరి పోరాడాలి అన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం నేతలు ఎర్రకుర్మయ్య చిన్న కుర్మయ్య శాంతన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అజహారుద్దీన్ కు మంత్రి పదవి రావడంతో హర్షం

**నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ నిజామోద్దీన్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కాంగ్రెస్ నేత, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజహారుద్దీన్ కు మంత్రి పదవి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీ ఎమ్మెల్యేలు ఎవరు గెలవకపోవడంతో మంత్రివర్గ విస్తరణలో ముస్లింలకు చోటు లభించలేదు. 2023 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజహరుద్దీన్ పోటీచేసి ఓటమి చెందడంతో ప్రస్తుతం రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ముస్లిం మైనారిటీలకు మంత్రివర్గంలో చోటు కల్పించడంతో నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తలకొండ పల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శతబ్ది టౌన్ షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు, యూసుఫ్ గూడ లో 224 బూత్ వెంకట గిరి కాలనీ లో డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పతకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నవీన్ కుమార్ యాదవ్ కి ఓటు వేసి గెలిపించాలని కోరడమైనది. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి అమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, దేవుని పడకల్ తాజా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, పడకల్ గ్రామ ఎంపీటీసీ జోగు రమేష్ తలకొండపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిడుదవెళ్ళి తిరుపతి, రబ్బాని, ప్రసాద్, రఘుపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్ పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కమాన్ పూర్ బస్టాండ్ వద్ద స్వాత్రంత్ర సంగ్రామంలో అసమాన త్యాగాలు చేసిన సమరయోధుడు నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థనాన్ని విముక్తం చేసిన దిరోద్ధాతుడు 530కీ పైగా సంస్థనాలను భారత దేశం లొ విలీనం చేసిన ఉక్కు మనిషి భారత దేశ తొలి ఉప ప్రధాని తొలి హెూమ్ మంత్రిగా దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్ది మనలో సమైక్య స్ఫూర్తిని నింపిన భారత రత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి ఈ రోజు జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము సీనియర్ నాయకులు మట్ట శంకర్ బొంపల్లి మొండయ్య మట్ట మల్లేష్ జంగాపల్లి అజయ్ మల్లారపు అరుణ పిల్లి చెంద్రయ్య అగ్గి శ్రావణ్ జంగా పెల్లి సారయ్య పిడుగు రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సుందరం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** :-కమాన్పూర్ అంబేద్కర్ నగర్ కి చెందిన చిప్పకుర్తి సాగర్ ఇటీవల ప్రమాదవశాత్తు ప్రహారి గోడ మీద నుండి క్రిందపడి కాళ్ళు ఫ్రాక్చర్ ఐన విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి అతన్ని పరామర్శించి.3000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

:-జూలపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని పేద కుటుంబానికి చెందిన కందుల రవి, వయసు 35 సంవత్సరాలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే వారిని పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేసారు.

ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, మాజీ వార్డ్ మెంబెర్ జంగపల్లి లక్ష్మన్, గన్నేవరపు రవి, నామని రాయలింగు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఐక్యత పౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని ఎలికట్ట గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ 2 వ తేదీ నవంబర్ 2025 ఆదివారం ఉదయం 7:30 గం.ల నుండి మధ్యాహ్నం 12:00 గం.ల వరకు.ఎలికట్ట గ్రామ బస్టాండ్ ఆవరణలో, కమిటీ హాల్ దగ్గర ఉచిత క్యాంపులో అందించే సేవలు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్లు అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఆరోగ్యం అవగాహన కల్పించడం సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో బాగంగా నిర్వహిస్తున్న.సుంకిరెడ్డి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలను వినియోగించుకుంటూ.ఆరోగ్య కరమైన భవిష్యత్ వైపు అడుగులు వేద్దాం.ఎందు కంటే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా మారితేనే సుభిక్షమైన కల్వకుర్తి నిర్మాణం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఎల్లికట్ట గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ సదవకాశాన్ని వినియోగించు కావాలని ఆయన కోరారు.

## నవీన్ యాదవ్ నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

**తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోనీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బోర బండ పోలింగ్ బూత్ 228 ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు కాలనీలో ప్రచారం నిర్వహిస్తూ నవీన్ యాదవ్ నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో,పెరుమండ్ల వెంకట్ రెడ్డి, దారెడ్డి అంజన్ రెడ్డి,జగన్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

**తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోనీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బోర బండ పోలింగ్ బూత్ 228 ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు కాలనీలో ప్రచారం నిర్వహిస్తూ నవీన్ యాదవ్ నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో,పెరుమండ్ల వెంకట్ రెడ్డి, దారెడ్డి అంజన్ రెడ్డి,జగన్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల కోరిక మేరకు గుడి నిర్మాణానికి సిమెంట్ అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపాలిటీ కైలాసం గుట్ట పైన అయ్యప్ప స్వాములు విరి నివాస స్థలం నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ని సంప్రదించడం జరిగింది. వెంటనే నిర్మాణానికి సరిపడా సిమెంట్ అందజేస్తానని తెలియజేశారు. అందులో భాగంగా స్వాములకు 100 బ్యాగుల సిమెంటును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, కరాటే రవి సాగర్, ఎస్ఆర్ రవి, రాము గౌడ్,శివ,మహేష్, వీరేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల అఖిల్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ అఖిల్ గుప్తా పుట్టినరోజు వేడుకలను వారి నివాసంలో ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,బుచ్చి బాబు, రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువులు ప్రకటించిన ఇంటర్ బోర్డ్


**కళాశాలలు బోర్డు నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని హెచ్చరిక ఎర్ర అంజయ్య**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** మార్చి 2026లో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లింపు గడువులను ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటించారు. ఈ వివరాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య బుధవారం వెల్లడించారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం రెగ్యులర్, ఫెయిల్ అయిన విద్యార్థులు (జనరల్ వొకేషనల్ విభాగాలు రెండూ) ఫీజులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా నేటి నుండి నవంబర్ 14 వరకు చెల్లించవచ్చని తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో నవంబర్ 16 నుంచి 24 వరకు, రూ.500 అపరాధ రుసుముతో నవంబర్ 26 నుంచి డిసెంబర్ 1 వరకు, రూ.1000 అపరాధ రుసుముతో డిసెంబర్ 3 నుంచి 8 వరకు, రూ.2000 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి 15 వరకు చెల్లించవచ్చని వివరించారు. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే ఫీజులు చెల్లించాలని డీఐఈఓ ఎర్ర అంజయ్య సూచించారు. అలాగే కళాశాలల యాజమాన్యాలు బోర్డు నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని, అదనంగా రుసుములు వసూలు చేసే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాలం విలువ తెలియక కాలక్షేపంతో యువత

**కాలేజీ సమయాల్లో క్లాస్‌లు ఎగ్గొట్టి తిరుగుతున్న యువతపై ఆందోళన**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణంలో యువతలో సమయానికి విలువ తగ్గిపోతున్నట్లు ఆందోళన వ్యక్తమవుతోంది. కాలేజీ సమయాల్లో విద్యార్థులు క్లాస్‌లను ఎగ్గొట్టి పార్కుల్లో తిరుగుతూ కాలక్షేపం చేస్తున్న దృశ్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని తల్లిదండ్రులు, కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఆశలతో తమ పిల్లలను పట్టణాలకు పంపిన తల్లిదండ్రులు, వారిని చదువులో రాణించాలన్న ఆశతో బస్సు పాస్‌లు, జేబు ఖర్చులు, లంచ్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ కొంతమంది విద్యార్థులు ఆ విశ్వాసాన్ని వమ్ముచేస్తూ కాలేజీ సమయాల్లో పార్కుల్లో, కాఫీ షాపుల్లో స్నేహితులతో కాలక్షేపం చేస్తున్నారు. ఇక కొంతమంది అబ్బాయిలు అమ్మాయిలు కలిసి పార్కుల్లో తిరుగుతూ ప్రవర్తిస్తున్న తీరు స్థానికులకు అసహ్యాన్ని కలిగిస్తోంది. పాఠశాలలు, కాలేజీలు విద్యా ఆలయాలు కావాల్సిన చోట, వీరికి ఆ ఆసక్తి లేకపోవడం బాధాకరం అని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వనపర్తిలోని నందిల్స్ పార్కు, ప్రజా వైద్యశాల వెనుక భాగంలో ఉన్న పార్కు పరిసరాల్లో ఇలాంటి ఘటనలు తరచుగా కనిపిస్తున్నాయని స్థానికులు తెలిపారు. “సెలవు సమయాల్లో యువత పార్కుల్లో మాట్లాడుకోవడం బాగానే ఉంటుంది, కానీ క్లాస్ టైంలో తిరగడం మాత్రం పూర్తిగా తప్పు” అని వారు తెలిపారు. యువత భవిష్యత్తు చెడిపోకుండా ఉండేందుకు పోలీసులు, షీ టీమ్‌లు పర్యవేక్షణ పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే విద్యాసంస్థలు విద్యార్థుల హాజరుపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. “ఇప్పుడైనా ఆగకపోతే, రేపు పశ్చాత్తాపం తప్పదు,” అని పలువురు హెచ్చరిస్తున్నారు. సమయాన్ని వృథా చేసే యువతకు ఇది ఒక హెచ్చరిక కావాలని పెద్దలు కోరుతున్నారు.

## పదవి విరమణ సన్మానం

**పాల్గొన్న ఎం ఈ వో సురేందర్ కుమార్ .**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణంలోని కమాన్ రోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా భాద్యతలు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన ఆకుల మనోహర్ రావును శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ వో సురేందర్ కుమార్, ఇంచార్జి హెచ్ ఎం పద్మజా రాణి, సి ఆర్ పి బాలసాని వెంకటేశం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి

**జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్**



**సిద్దిపేట :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ ని సిద్దిపేట పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రన్నర్సు వాకర్సు యువకులు పట్టణ యువకులు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గోన్నారు. సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి ముస్తాబాద్ చౌరస్తా వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రన్ కొనసాగింది. పరుగులో పాల్గొని, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రన్ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ మరియు వాకర్స్ యువకులు, జర్నలిస్టులు, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు. ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా స్విమ్మింగ్ సైక్లింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏదైనా సాధించగలడని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు సమతుల్యమైన ఆహారాన్ని స్వీకరించాలని తెలిపారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్ విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, సిద్దిపేట రన్నర్స్ మరియు వాకర్స్ పట్టణ యువకులు, జర్నలిస్టులు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కట్టుకోవడానికి బట్టలు అనే నినాదంతో ఆమె ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు కాబట్టే భారతదేశంలో పేదవారు అన్ని రకాలుగా ముందుకు వెళ్లడం జరిగింది. సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ఒక పట్టాదారు పేరు మీద ఇంత భూమి ఉండాలి కొంత ప్రభుత్వం తీసుకొని పేదలకు పంచడం జరిగింది. ఇలా చెప్పుకుంటా పోతే అనేక రకాల ధైర్య సాహసాలతో భారతదేశంలో అన్ని రకాల వర్గాల వారు ఇందిరా గాంధీ ని ప్రపంచంలోనే ఐరన్ లేడీ అని పేరు ప్రఖ్యాతలు పొందడం జరిగింది అని ఆమె ద్వారా మహిళలకు గొప్ప పేరు రావడం జరిగింది అన్నారు. ఆమె చూపిన పరిపాలనా దక్షతతోనే భారతదేశం ముందు కెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శీను మైనార్టీ నాయకులు ఎండి రషీద్ సాయి రెడ్డి, మహేందర్ రెడ్డి, చెన్నయ్య, గోపాలు, చందు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కు శుభాకాంక్షలు





**ఎన్నో పోరాటాల ఫలితం ఈ ప్రాంతంలో మెడికల్ కళశాల స్థాపన.**

**పాత ప్రిన్సిపల్ నియంతృత్వ ధోరణి వల్లే హోదా మార్పు.**

**మద్దెల దినేష్**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖని లోని సిమ్స్ సింగరేణి మెడికల్ కాళశాల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ నరేందర్ ని మర్యాదపూర్వకంగా తన ఛాంబర్ లో కలిసి శాలువా కప్పి పూల గుచ్చం అందించి న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ గౌస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, వారికి మంచి నాణ్యతమైన వైద్య విద్య అందించేందుకు కృషి చేయాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ లో వివిధ ప్రాంతాల్లో నుంచి వచ్చిన వైద్య విద్యార్థులకు మంచి వైద్యశాస్త్రంలో భోదన అందించి మెరుగైన, నైపుణ్యం కల్గిన వైద్యులను సమాజానికి అందించి మంచి పేరు వచ్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించడం జరిగిందని ఆయనపేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి మెడికల్ కాళశాల స్థాపన చేసుకొంటే పాత ప్రిన్సిపల్ నియంత్రత్వ ధోరణితో మెడికల్ కాళశాల ప్రభుత్వ అస్పత్రి కేవలం తమ సొంత ప్రయివేట్ అస్పత్రిలా వ్యవహరిస్తు తమ క్రింద సిబ్బందిని, వర్కర్స్ని నాన రకాలుగా ఇబ్బందులు పెట్టడం వాళ్ళ ఎన్నో పోరాటాలు చేసి డీఎంఈ, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాడంత ప్రిన్సిపల్ బాధ్యతల నుండి తొలగించారని పేర్కొన్నారు. అస్పత్రి సూపరిండెంట్ ని కూడా త్వరగ మర్చి నూతన సూపరిండెంట్ ని నియామిస్తే ప్రభుత్వ జనరల్ అస్పత్రి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మెడికల్ కాళశాల నిర్వహణ వైద్య విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని మరియు ప్రిన్సిపల్ నరేందర్ ని కొరామని దినేష్ తెలిపారు.

# తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

**పెండింగ్ పనులను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**ఆగస్టు నెలాఖరు నాటికి వాటర్ ట్యాంకర్ ల్యాడర్ పనులు పూర్తి.**

**నీటి లీకేజీలను క్షేత్ర స్థాయిలో సత్వరమే పరిష్కరించాలి.**

**త్రాగు నీటి సరఫరా పై సమీక్ష జిల్లా కలెక్టర్.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్ 31:** పెండింగ్ త్రాగు నీటి సరఫరా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. పెండింగ్ మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా చిన్న చిన్న పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాంట్రాక్టర్ లను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ పనులు చేయాలని, క్షేత్ర స్థాయిలో పనులు పూర్తి చేసేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో అవసరమైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ నిబంధన ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వాటర్ ట్యాంకర్ మరమ్మత్తులు, ల్యాడర్స్ నిర్మాణానికి 92 లక్షల మంజూరు చేయడం జరిగిందని, జిపి నుంచి తీర్మానం తీసుకుని ఆ పనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి ఇన్ ఫ్రా పనులు ఉండకుండా త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో త్రాగునీటి సరఫరా నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. వానా కాలంలో నీటి లీకేజీలకు త్వరగా క్షేత్రస్థాయి సిబ్బంది స్పందించాలని, నీటి నాణ్యతలు ఎటువంటి ఇబ్బందులు రావడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో ఎక్కడ కలుషిత త్రాగునీరు వస్తుంది, నీటి లీకేజీ జరుగుతుంది అనే మాట వినపడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గంగాధర శ్రీనివాస్ ,పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ఆసుపత్రుల్లో సదుపాయాల లేమి గర్భిణీలు, పేషెంట్లు ఇబ్బందులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఐసీయూ, క్రిటికల్ కేర్ యూనిట్ సక్రమంగా పనిచేయక గర్భిణీలు, వ్యాధిగ్రస్తులు ఇతర జిల్లాలకు తరలించబడుతున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక మండిపడింది. శుక్రవారం జిల్లా ఆసుపత్రిని సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, టీహబ్‌లో బయోకెమిస్ట్రీ, థైరాయిడ్ మిషన్లు ఎలుకలు కొరికి పాడైపోయాయన్న కారణంతో దాదాపు 60 టెస్టులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ యంత్రాలను కావాలనే పాడుచేసి ప్రైవేట్ ఆస్పత్రులకు టెస్టులు మళ్లిస్తున్నారని ఆరోపించారు. అలాగే స్కానింగ్ యంత్రాలు పనిచేయకపోవడంతో కొంతమంది డాక్టర్లు పేషెంట్లను తమ స్వంత ప్రైవేట్ ఆస్పత్రులకు పంపుతున్నారని ఆయన తెలిపారు. ఈ లోపాల కారణంగా గర్భిణీలకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ పోస్టు ఖాళీగా ఉండడం, గైనిక్ విభాగంలో డాక్టర్ల కొరత వల్ల ఈ సమస్యలు వస్తున్నాయని చెప్పారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, క్రిటికల్ కేర్ విభాగాన్ని ప్రారంభించి అవసరమైన యంత్రాలను పునరుద్ధరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది.

# రవితేజ స్టామినాకు అసలు పరీక్ష



రేపు సాయంత్రం నుంచి మాస్ జాతర ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్నాయి. రవితేజ సినిమా విడుదలవుతోందంటే ఓ రేంజ్ హడావిడి కనిపించాలి. కానీ ఇప్పటికైతే ఆ స్థాయి సౌండ్ సోషల్ మీడియాలో వినిపించడం లేదు. ఒక పక్క తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న తుఫాను, ఇంకోవైపు బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్ హంగామా వెరసి మాస్ రాజా మూవీ మీద పెద్ద ప్రభావమే చూపిస్తున్నాయి. హైదరాబాద్ లో అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉన్నాయి కానీ మిగిలిన ప్రాంతాల్లో మాస్ జాతర హడావిడి ఆశించిన స్థాయిలో లేదు. ప్రమోషన్ల పరంగా టీమ్ చేసుకున్న ప్లానింగ్ మరీ గొప్ప ఫలితాలు ఇవ్వలేదన్నది వాస్తవం. ఒకరకంగా చెప్పాలంటే రవితేజ స్టామినాకి ఇది అగ్ని పరీక్షే. ఎందుకంటే చేసింది రెగ్యులర్ కమర్షియల్ ఎంటర్ టైనరే అయినా మాస్ జనాలు కన్విన్స్ అయ్యేలా కంటెంట్ ఉంటే ఈజీగా హిట్టు కొట్టొచ్చు. దానికి ధమాకానే మంచి ఉదాహరణ. ఆ సినిమాకు సంగీతం అందించిన భీమ్స్ ఇప్పుడీ మాస్ జాతరకు పని చేసినప్పటికీ ఆ స్థాయి వైరల్ సాంగ్స్ ఇవ్వలేకపోవడం మైనస్ గా నిలిచింది. ట్రైలర్ కొచ్చిన రెస్పాన్స్ కూడా జస్ట్ ఓకే అనిపించుకుంది తప్ప వావ్ కాదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్వయంగా రవితేజనే గతంలో చిరాకు కలిగించాను, ఇది పక్కా హిట్టని హామీ ఇవ్వడం ఫ్యాన్స్ నమ్మకం పెరిగేలా చేసింది. ఇక అసలైన టైం వచ్చేసింది. రేపు సాయంత్రం ఆరు గంటల నుంచే మాస్ జాతర షోలు మొదలైపోతాయి. టాక్ చాలా కీలకం కానుంది. జస్ట్ యావరేజ్ అనిపించుకున్నా రికవరీ చేయడం రవితేజకు మంచి నీళ్లు తాగినంత ఈజీ. లేదూ హిట్టు అనిపించుకుంటే కనీసం రెండు వారాలు మంచి ర్యాంపేజ్ ఉంటుంది.

# ‘తాండవం’ బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ‘అఖండ 2: తాండవం. ఈ సినిమా అఖండకు సీక్వెల్‌గా వస్తోంది.రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ‘అఖండ 2: తాండవం’ ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్‌ని తమన్ సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో రికార్డ్ చేశారు. కాగా ఇప్పుడు బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్ ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ ‘అఖండ 2: తాండవం’ కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. ఇప్పటికే వచ్చిన అఖండ బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించగా అఖండ 2 బ్యాగ్రౌండ్ స్కోర్ పై అంచనాలు రెట్టింపవుతున్నాయి.

# ఏ.ఆర్ రెహమాన్ కన్సర్ట్‌లో పెద్ది అప్‌డేట్.. బుచ్చిబాబు పోస్ట్ వైరల్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శ్రీలంకలో రొమాంటిక్ సాంగ్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ‘ది వండర్‌మెంట్ హైదరాబాద్’ మ్యూజిక్ కాన్సర్ట్‌లో ‘పెద్ది’ సినిమా ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతుందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలకు బలం చేకూరుస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగబోయే రెహమాన్ కన్సర్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న. ఆరోజు పెద్ది కూడా అప్‌డేట్ ఉండబోతుంది.. అప్పటివరకు వెయిట్ చేయడంటూ బుచ్చి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దీంతో పెద్ది ఫస్ట్ సింగిల్ కన్ఫర్మ్ అని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబినేషన్, ఏఆర్ రెహమాన్ సంగీతంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.





# 64 ఏళ్ల హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్.. కట్ చేస్తే.. బాక్సాఫీస్ షేక్ చేసిన సినిమా..

ప్రస్తుతం సినీరంగుల ప్రపంచంలో స్టార్ హీరోస్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. ఆరు పదులు, ఏడు పదుల వయసులోనూ అటు సినిమాలు, ఇటు ఫిట్నెస్ విషయంలో కుర్ర హీరోలకు గట్టిపోటి ఇస్తున్నారు. అయితే మీకు తెలుసా.. ? సినియర్ హీరోలకు జతగా యంగ్ హీరోయిన్స్ జతకట్టిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. సినిమా పరిశ్రమలో హీరోహీరోయిన్స్ వయసు వ్యత్యాసం గురించి అప్పుడప్పుడు చర్చ జరుగుతుంది. కొన్నిసార్లు విమర్శలు సైతం వస్తుంటాయి. మరికొన్ని సందర్భాల్లో అదేచిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్‌అవుతుంటాయి. ఇటీవల సికిందర్ సినిమాల సల్మాన్ ఖాన్ సరసన రష్మిక నటించడంపై ఏజే డిఫరెన్స్ అంటూ ట్రోల్స్ జరిగాయి. దీంతో విమర్శలపై గట్టిగానే స్పందించారు సల్మాన్. కానీ గతంలో 64 ఏళ్ల స్టార్ హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్ నటించిన సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇంతకీ ఆ సినిమా పేరెంటీ.. ? నటీనటులు ఎవరో తెలుసుకుందామా. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోహీరోయిన్స్ ఎవరో కాదండి. సూపర్ స్టార్ రజినీకాంత్.. హీరోయిన్ సోనాక్షి సిన్హా. వీరిద్దరి కాంబోలో వచ్చిన సినిమా లింగా. డైరెక్టర్ కె. ఎస్ రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2014లో విడుదలై పాజిటివ్ రివ్యూస్ అందుకుంది. ఇందులో రజినీకాంత్ ద్విపాత్రాభినయం చేశారు. ఈ చిత్రంలో సోనాక్షి సిన్హా, అనుష్క శెట్టి ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా సమయంలో రజినీ వయసు 64 సంవత్సరాలు.. కాగా.. సోనాక్షి వయసు కేవలం 27 సంవత్సరాలు కావడం గమనార్హం. అయినప్పటికీ వీరిద్దరి జోడి తెరపై ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పట్లో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం రజినీకాంత్ వయసు 74 సంవత్సరాలు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరిస్తున్నారు. చివరగా కూలీ చిత్రంలో కనిపించారు. డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. రూ.350 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. నివేదికల ప్రకారం ఈ సినిమాకు రజినీ రూ.150 కోట్లు పారితోషికం తీసుకున్నారు. మరోవైపు ఇప్పుడు జైలర్ 2 చిత్రీకరణంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది మీ హృదయాలను దోచుకుంటుంది



ఇన్నాళ్లు తన కామెడీతో నవ్వించిన ప్రియదర్శి హీరోగా మారి పలు విభిన్న పాత్రల్లో నటిస్తున్నాడు. పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించిన ఆయన ‘మల్లేశం’ తో హీరోగా మారి ‘బలగం’తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. గత కొద్ది కాలంగా హీరోగా రాణిస్తున్న ప్రియదర్శి వరుస హిట్లతో స్టార్ హీరోలకు పోటీగా నిలుస్తున్నాడు. ఇటీవల ‘కోర్టు’ చిత్రంతో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ప్రియదర్శి ‘ప్రేమంటే’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇది ‘థ్రిల్లు ప్రాప్తిరస్తు’ ట్యాగ్‌లైన్‌తో రాబోతుంది. ఇందులో ప్రియదర్శి సరసన ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని నవనీత్ శ్రీరామ్ తెరకెక్కిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. లవ్, కామెడీ, థ్రిల్లింగ్ అంశాలతో రాబోతున్న ఈ సినిమాకు లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకోగా.. టీజర్ అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా టీజర్ నవంబర్ 2న రాబోతున్నట్లు ప్రకటన చేశారు చిత్రబృందం. ”ఇది మీకు ప్రేమ, నవ్వులు థ్రిల్స్ కోసం సిద్ధంగా ఉండండి. ఇదిమీ హృదయాలను దోచుకుంటుంది” అని రాసుకొచ్చారు. అలాగే ప్రియదర్శి ఫ్లోర్ క్లీన్ చేస్తున్న మాప్ పట్టుకుని ఉండగా.. ఆనంది కిటికీలు తలుపులు క్లీన్ చేసే స్ప్రే పట్టుకుని కనిపించింది.

# ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ‘కురిసే వాన..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ‘కురిసే వాన..’ పాట ఎలా ఉందో చూస్తే …’కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో , సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, లాయి లాయి లాయిలే..’ అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్ గా ‘కురిసే వాన..’ లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్ కు గుర్తుండిపోనుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com